# అపూర్వ వివాహం



ఉదయం తొమ్మిది గంటల వేళ,
చూరుకింద కుక్కి మంచంలో
కళ్ళు మూస్తూ, తెరుస్తూ పడు
కున్నాడు రాజారావు.

'లేద్దామా' అనిపించింది.
'లేచి ఏం చెయ్యాలి?' అని ప్రశ్నించు
కుని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.
ఉదయం తొమ్మిది గంటల వేళ

పొద్దు పోని బద్ధకపు కుక్కలాగా అలా కున్నాడు.
కునుకుపాట్లు పడటం వింతే. అంతు
లేవనూ రాజారావు!
'నా కేం పనుందబ్బా!' అని ప్రశ్నించు వింత

'ఏం లేదు.' లోపలినుండి సమాధానం.
'అబ్బ! నాకే వయసం, పనేం లేదు.
పోయి! నాకే పోయు, పోయు,

ఇటువంటి భారమైన డైలాగులు మొరటువాడైన తండ్రి భరించలేడు.

"ఏంరా?" మళ్ళీ గర్జన.

ఉలిక్కిపడ్డాడు రాజారావు. మళ్ళీ సర్దుకుని ఒంటికాలిమీద నించుని, రెండో కాలు కొద్దిగా వంచి, నడుం మీద ఓ చెయ్యి, కిటికీ రెక్కమీద ఓ చెయ్యి వేసి, ఎన్టీఆర్ పోజులో "ఆలోచించుకోవాలి" అన్నాడు గంభీరంగా.

"సరే! అదేదో తొందరగా ఏడువు." అమర్యాదగా అనేసి వెళ్ళిపోయాడు.

ఈ గంభీర సన్నివేశం జరిగిన తరవాత రాజారావు మనఃస్ఫూర్తిగా గారెలు తినలేకపోయాడు. నాయనమ్మ అందుకు చాలా కంగారు పడింది.

"అయ్యో, నాయనా! ఒక్క ముక్కన్నా కొరకలేదేమిరా, తండ్రీ! (నిజానికి రాజారావు అన్యమనస్కంగానే అరడజను తిన్నాడు. కాని, ఇదేమి లెక్క? రాజారావు తాత రాజయ్య బుట్టతో గారెలు ముందు పెడితే అన్నీ తిని 'కాసినే వండావేమే, పిసినారిదానా' అని అరిచేవాడు. ఆ పేరు పెట్టుకున్నందుకు అందులో సగమన్నా తినకపోతే ఎలా?) ఎవరి దృష్టి కొట్టిందో ఏం పాడో" అని చేతులూ కాళ్ళూ నిమిరి దిష్టి తీసేసింది. తరవాత కనపడిన వాళ్ళందరితో "నాయన ఈ వేళ ఒక్క గారెముక్కన్నా కొరకలేదు" అని చెప్పింది.

రాజారావు మనసు మనసులో లేక, ఓదార్చే దిక్కులేక, సలహా ఇచ్చే స్నేహితుడు లేక చాలా బాధపడిపోయాడు. అప్పుడతనికి ఈ మానవుల కన్న సిగరెట్లే తగిన స్నేహితు లనిపించింది. ఊరి చివరి కొట్లో రహస్యంగా నాలుగు సిగరెట్టు పాకెట్లు, రెండు అగ్గిపెట్టెలు కొనుక్కుని, సందెవేళకు ఇంట్లో జొరబడి తన దైన కొట్టు గదిలో తలుపులన్నీ బిగించుకుని పడక కుర్చీలో కాళ్ళకింద ఒక స్టూలు వేసుకుని పడుకుని ఆలోచనా ముద్రలో సిగరెట్టు పీకటం ప్రారంభించాడు. ఆ రాత్రి అలా చెయిన్‌స్మోక్ చేసి ఆలోచిద్దామని నిశ్చయించుకున్నాడు.

'ఈ రాద్ధాంతం అంతా ఎందుకు? ఇందిరను చేసుకుంటే పోలే! ఆస్తి కూడా బోలెడు వస్తుంది. దర్జాగా బతకచ్చు' అనిపించిందో సారి.

వెంటనే అతని లోని ఆదర్శరావు మేల్కొని మొహం వాచేట్లు చివాట్లు పెట్టాడు.

భోజనం చేసి వచ్చి తన కిష్టమైన ఎన్టీఆర్ పోజులో కిటికీ లోంచి చూస్తూ చాలా సేపు ఆలోచించాడు. లాభం లేకపోయింది. తరవాత అక్కినేని పోజులో మొహం ఓ పక్కకి పెట్టి సిగరెట్టు కాల్చాడు. అబ్బే! ఏం ఆలోచనలు తట్టలేదు. ఎప్పుడు నిద్ర పట్టిందో పట్టింది.

నిద్రలో ఒక సన్నటి వ్యక్తి ప్రత్యక్షమయ్యాడు. తెల్లటి లాల్చీ, పైజామా వేసుకున్నాడు. చేతిలో కలం, కాగితాలు ఉన్నాయి. కాని, ఏమీ వ్రాయటం లేదు. ఆలోచనలను రమ్మని ఆహ్వానిస్తూ నున్నగా ఉన్న గడ్డాన్ని నిమురుకుంటున్నాడు. రాజారావు సిగరెట్టు పాకెట్ లోంచి సిగరెట్టు తీసుకుని ముట్టించి ఆలోచించటం ప్రారంభించాడు.

"ఏమిటీ అఘాయిత్యం? ఎవరు మీరు?" అన్నాడు రాజారావు.

"నేను ఈ కథ రాస్తున్న రచయితని." అన్నాడా వ్యక్తి.

"అయ్యా! సమయానికి కనిపించారు. ఇందిరను చేసుకోవాలా వద్దా? కాస్త చెబుదురూ!" బతిమలాడాడు రాజారావు.

"అదే ఆలోచిస్తున్నానయ్యా, మహానుభావా! నీకు చేసుకోవాలనుందా, వద్దని ఉందా?"

"చేసుకోవాలనీ ఉంది. వద్దనీ ఉంది."

"ఓర్నీ దుంపతెగ! ఘటికుడిలా ఉన్నావే. ఇందిరను చేసుకుంటే నీ ఆదర్శన ఏమైనట్టు? చేసుకుంటే బ్లాకు వడ్లేసే మీ మామ వడ్లమర, ధాన్యం వ్యాపారం కోసం సంపాదించిన డబ్బు వల్ల కడుపుబ్బి పోతున్న ఇనప్పెట్టె, నిమ్మతోట, కాలవ అవతల మాగాణి— వీటన్నిటితో బాటు ఇందిర నీ వశమౌతాయి." సాధక బాధకాలు వివరించాడు.

"ఆ చివరిదే వద్దు, రచయితగారూ."

"నా దగ్గర జోకులు కొయ్యకు. నీలో ధనకాంక్ష ఇంతగా ఉందనుకోలేదు." అన్నాడు రచయిత కోపంగా.

పోర్షను మరిచిపోయిన వాడికి వెనక నుంచి అందిస్తున్నట్లు రాజారావుని ఒక నల్లి కుట్టి పోర్షన్ అందించింది.

దానితో అతడు ఆవేశంగా "ఆస్తి కోసం ఆదర్శాలను వదిలి ఆత్మ వంచన చేసుకునే హీనుడిని కాను. అశాస్త్రీయమైన వివాహాలను నేను ద్వేషిస్తున్నాను. నేను ఈ పెళ్ళి చేసుకోను, చేసుకోను, చేసుకోను" అన్నాడు.

"భేష్! బాగా నటించావు. నాటకాల్లో, వీలైతే సినిమాల్లో ప్రయత్నించు. శభాష్! నేను సృష్టించిన పాత్ర పిరికివాడు కాదని ఋజువు చేశావు. ధైర్యంతో ముందుకు సాగు." రచయిత రాజారావు భుజం మీద తట్టబోయాడు. కాని, చెయ్యి జారి నెత్తిమీద పడింది. టంగ్‌మంది. 'వీడి దుంప తెగ! వీడి చెయ్యి కర్రగా మారిందేంటి!' మెలకువ వచ్చింది. పడకకుర్చీ లోంచి తలకాయ జారి పక్కన [illegible] వచ్చిన కుర్చీ కర్ర కేసి కొట్టుకుంది.

కల సంగతి గుర్తు వచ్చింది. మరిచిపోతానేమో ననుకుని ఆత్రంగా గుర్తు తెచ్చుకున్నాడు.

"రచయితా! నీకు థాంక్సోయి. ఈ రాజారావు ఆదర్శమే ఊపిరిగా బతుకుతున్నాడు" అని గబగబ బట్టలు సర్దుకున్నాడు. టైమ్ చూసుకున్నాడు.

మూడు కావస్తూంది. మూడున్నరకు పాసెంజరుంది. స్టేషన్ మైలున్నర దూరంలో ఉంది. నిశ్శబ్దంగా తలుపులు తెరుచుకుని బయటి కొచ్చి మరలా ఇంటి కేసి తిరిగి, "ఫాదర్! నీ కొడుకు నీ మాట వినకపోయినా లోకం వీడిని ఆదర్శజీవి అని కీర్తిస్తుంది" అని సెల్యూట్ కొట్టి బయలుదేరాడు (కాలేజీకి).

మరునాడు పదింటికి ఇందిర తండ్రితో "నాన్నా! ఆ హీనుడిని తల దన్నే సంబంధం తీసుకురా" అంది ఆవేశంతో.

"ఈ సంబంధం తప్పిపోవటమే మంచి దయింది. వా డుట్టి అప్రయోజకుడు. వెర్రివెధవ. దద్దమ్మ!" అన్నాడు ఇందిర తండ్రి. తరవాత పది రోజులకే డాక్టర్ పాసైన కుర్రవాడితో ఇందిర పెళ్ళి జరిగిపోయింది.

కొడుకును నిందించిన వైనం విని రాజారావు తండ్రి రోషంతో బుసలు కొట్టాడు. ఆ తీవ్రతకు వృద్ధాప్యం పొందిన ఆయన బుగ్గ మీసాలు తట్టుకోలేక అల్లల్లాడాయి. ఇందిర పెళ్ళి జరిగిన వారం రోజులకే, "నాకు పరీక్షలు ముడ్డి మీద తన్నుతున్నాయిరా, బాబూ! ఈ సారి పాసవకపోతే అందరూ ఉమ్మేస్తారు (నువ్వన్న మాటే సుమా అని గుర్తు చేయటానికి)" అని విలపిస్తున్న రాజారావుని లక్ష్య పెట్టకుండా, "ఒరే, వెధవా! ఇప్పుడు నీ పెళ్ళి నే చెయ్యలేకపోతే నా మీద నేను ఉమ్మేసుకోవాలి" అని తిట్టి పార్వతితో పెళ్ళి చేశాడు.

ఏ మాట కా మాటే చెప్పుకోవాలి. పార్వతి 'చాలా లవ్లీ గాళ్'. ముద్దబంతి పూవు. ఇంత తొందరలో ఇంత అందమైన పెళ్ళాం దొరుకుతుందని రాజారావు అనుకోలేదు. పరీక్షలంటే అసహ్యం పుట్టింది. కాని, రాజారావు తండ్రి తొందరపడి బుట్టలో పడ్డాడు. పార్వతి తండ్రి చాలా అబద్ధాలు చెప్పాడు. అక్కడ చెప్పినంత ఆస్తి లేదు. ఇస్తానన్న కట్నం ఇవ్వలేదు. కట్నం మీద రాజారావు తండ్రి చాలా ఆశలు పెట్టుకున్నాడు. ఉన్న అప్పులు కట్నంతో తీర్చాలని అనుకున్నాడు. ఉన్న కొద్ది ఆస్తిలో చాలా భాగం అప్పులకింద హరించుకు పోయింది. ఇక ఇంట్లో [illegible] అంతర్యుద్ధం ప్రారంభమయింది. రాజారావుకి డబ్బు లేకపోతే



ఎదురు చూపు
నవీన్‌కుమార్ (సికిందరాబాదు)

కలిగే బాధలు తెలిశాయి. ఉద్యోగం కోసం కాళ్ళు అరిగించుకున్నాడు. నోరు ఎండించుకున్నాడు. ఇందిరను చేసుకుంటే ఇంతమంది ఇన్ని రకాల బాధలుపడవలసిన అవసరం ఉండేది కాదు గదా అని తరుచు అనుకునేవాడు. కాని, పార్వతిని చేసుకున్నందుకు ఆనందించిన క్షణాలు, తన్ను తాను అభినందించుకున్న క్షణాలు అనేకం. 'ఆ క్షణాలేవి?' అని రాజారావుని అడగకండి. సిగ్గు పడతాడు రాజారావు. ఉద్యోగ ప్రయత్నం మానేశాడు. అప్పటినుండీ అతని దినచర్య మారిపోయింది. ఇదీ రాజారావుకి భార్య మొహం చూడగానే గుర్తొచ్చే పెళ్ళి కథ... ఆఁ ఎంతవరకు వచ్చాం? రాజారావు కాఫీ కోసం వంటింట్లోకి వెళతాడు.

అప్పుడు [illegible]

చూసి భోసినవ్వు నవ్వుతూ ముందు కొస్తుంది.

"ఛీ! ఆ మురికి చూడు" అని మొహం చిట్లించుకుంటాడు.

ఇంతలో పార్వతిని గురించి ఇంట్లో అత్తగారి విసురులు విసురుతుంటాయి. రాజారావు ఎప్పుడూ పార్వతిని కట్నం గురించి అడగలేదు. తల్లి విసురులకు కోపం ఎక్కువైనా, ఆ కోపం తల్లిమీద చూపించలేక పెళ్ళాం మీదికి తిప్పేస్తాడు.

"ఛీ! ఏం కాఫీ ఇది? ఇప్పటిదాకా కాఫీ కాయటం? పంచదార పాకం. అలా దెయ్యంలా చూస్తావేం?" కాఫీ గిడగడ తాగేస్తాడు.

లేచి వెళ్ళబోయిన వాడల్లా అగి, సీరియస్‌గా "పనేమన్నా ఉందా" అంటాడు.

రాజారావు తండ్రి ఇప్పుడు ఏమీ పట్టించుకోవటం లేదు. ఎప్పుడూ అరుగు మీద కూర్చుని చుట్ట కాల్చుకుంటూ ఉంటాడు. అందుకని ఆ మాట అడగవలసిన బాధ్యత రాజారావుది అయింది.

ఈ మాట అడగగానే పార్వతి భయపడుతుంది.

కొట్టునుండి ఏమన్నా తీసుకు రావా అని చెబితే అత్తగారు 'అవెందుకు? ఇవెందుకు? ఇంత దుబారా ఏమన్నా చేసి సంసారం నిలబెట్టాలనేనా? పుట్టింటి దగ్గర రాజభోగాలు వెలగబెట్టావు కాబోలు. అంత ధనవంతులు కనుకనే ఇట్లా చేశారు. అసలు ఈ వెధవ సనాతి (కట్నం తీసుకురానిదే ఇంటికి రావద్దని పెళ్ళాన్ని పుట్టింటికే తరమమని ఆవిడ అభిప్రాయం)" అని దండకం ప్రారంభిస్తుంది.

ఏ విషయాన్నైనా సరే ఇలా లాగటమే ఆవిడ ఆశయం.

"అలా బెల్లం కొట్టిన రాయిలా నిలబడతావేం? కావలసిన వేవో చెప్పు" అంటుంది మళ్ళీ తనే.

ఇదంతా విని శివం ఎక్కిన రాజారావు "పనేమన్నా ఉందా అంటే చెప్పవేమే?" అని అరుస్తాడు. చిందులు తొక్కుతాడు.

కొత్తలో, రెండు మూడు సార్లు "కాస్త బావిలో నీళ్ళు తోడి పెట్టండి. బావి చాలా లోతుగా ఉంది. లాగలేక పోతున్నాను' అంది. అత్తగారు సహాయ నిరాకరణోద్యమంలో ఉన్నారు. కట్నం తీసుకురాని దానికి సహాయం ఎందుకు చెయ్యాలి? తను ఇంకా ఇంట్లో ఉండనిస్తున్నది, తను మంచిది కాబట్టి. ఒక వేళ మళ్ళీ కట్నం తీసుకొస్తే తాను పనులు చేయవలసి వస్తుందేమో నని ఆవిడ అప్పుడప్పుడు భయపడుతున్నది.

పార్వతి అలా అడగగానే మొహం చిట్లించి "బావిలో నీళ్ళు తోడాలా? నా కిదే పని, వెధవ పని!" అని అరిచాడు.

అరిచి బజారుకి వెళ్ళటానికి లేచాడు. వెళ్ళకుండా మళ్ళీ గిరుక్కున వెనక్కి తిరిగొచ్చి, పార్వతి మొహం వంక చూడకుండా అన్నిట్లో బడబడ నీళ్ళు చిటికెలో పోసేసి, ఏమంటే అరుస్తాడో నని భయంతో చూస్తున్న పార్వతిని — "పోశాగా అన్నిట్లో. ఇంకా చూస్తావేం? వెధవపని. నా కిదే పని" అని అరుచుకుంటూ వెళ్ళిపోయాడు.

అప్పటినుండి నీళ్ళు తోడి పొయ్యమని అడిగదు. కాని, కాఫీ తాగిన రాజారావు పార్వతి నీళ్ళు తోడటం మొదలెట్టేదాకా అక్కడే తచ్చాడతాడు. నీళ్ళు లాగుతున్నప్పుడు బలహీనంగా కనపడుతున్న ఆమె పచ్చటి నడుము చూస్తాడు. ఎండలో ఒక్క కడవ తోడే సరికి మొహమంతా చెమట పడుతుంది. జాకెట్టు తడిసిపోతుంది. పచ్చని ఆమె మొహం నీళ్ళు నించి ఇంకా పచ్చగా మెరుస్తుంది. అలుపు వచ్చి శ్వాస తీవ్ర మవుతుంది.

'నీ కెందుకే, పిచ్చిముండా! నీళ్ళు తోడిపెట్టమని అడక్కూడదూ' అని లోపల అనుకుని, "తోడ లేనిదానివి తోడిపెట్టమని అడగటానికి కూడా నామోషియా? పనేమన్నా ఉందా అని అడిగాను కదా!" అని విసురుగా ఆమె చేతిలోని కడవ లాక్కుంటాడు.

చేంతాడు బారలు బారలుగా గబగబ లాగేస్తాడు. అంగలు పంగలు వేసుకుంటూ అన్నింటిలో క్షణంలో దిమ్మరిస్తాడు. మొగుడి ప్రతాపాన్ని ఒక పక్కన నిలబడి సంతోషంతో చూస్తూంటుంది పార్వతి, అత్తగారు వచ్చి కేకేసి కట్నం సంగతి వరకు సాగదీసేదాకా.

ఒకసారి పార్వతి పుట్టింటికి వెళ్ళినప్పుడు "నా మొగుడు మంచివాడే కానీ,అమ్మా,బహుకోపిష్టి. ఏమాటంటే అరుస్తాడో,ఏదంటే అరవడో తెలియదు" అని చెప్పుకుని ఏడ్చింది.

"పిచ్చితల్లీ! కోపిష్టివాళ్ళే మంచి మొగుళ్ళే, అమ్మా" అని ఆ ఆదర్శమాత కొన్ని రహస్యాలు, వాళ్ళ కోపం లోని సైకాలజీ అంతా విప్పి చెప్పింది. అప్పటి నుండి పార్వతికి మొగుడి కోపం అంటే భయం పోయింది.

కాఫీ తాగిన రాజారావుకి పేపరు చూడాలనిపిస్తుంది. లైబ్రరీకి వెళ్ళి ఎవరన్నా పేపరు చదువుతుంటే విసురుగా లాక్కుని గబగబ హెడ్డింగులు చదివి విసిరేసి, "ఈ వెధవలు ఆడుతున్న నాటకాలు, పడుతున్న కుస్తీలు మనం ప్రతి రోజూ పొద్దున్నే చదువుకోవాలి? ఎవడి నుద్ధరించను ఇవన్నీ? ఛీ ఛీ!" అని చీదరించుకుని తన మిత్రులిద్దరి కోసం ఎదురు చూస్తాడు. అందులో ఒకడు కమ్యూనిస్టు; రెండో వాడు అమెరికా భక్తుడు. రాజారావు 'ఇదే అమెరికాలో అయితే. . .' అనే ప్రేజ నేర్చుకుంది వీడి దగ్గర్నుండే. వాళ్ళిద్దరి తోనూ అరవందే తోచదు రాజారావుకి. వాళ్ళకీ తోచదు. కాసేపు అరిచిన తరవాత ఇంటి కొచ్చి చూరు కింద కుక్కి మంచంలో పడుకుంటాడు.

'ఛీ ఛీ! నేను ఆదర్శజీవిని' అని రొమ్ము గుద్దుకుంటాడు.

'పార్వతి ముత్యం. నేను దాన్ని కష్ట పెడుతున్నాను' అని దిగులు పడతాడు.

పార్వతి భోజనానికి పిలిచేదాకా ఇలా ఏవేవో ఆలోచిస్తూనే ఉంటాడు.

* * *

ఉదయం తొమ్మిది గంటల వేళ చూరు కింద కుక్కి మంచంలో కళ్ళు మూస్తూ, తెరుస్తూ పడుకున్నాడు రాజారావు.

'నా కేం పనున్నదబ్బా?' అని ప్రశ్నించుకున్నాడు.

'అబ్బ! నాకే నయం. పనేం లేదు. ఎంత హాయి. నాకే హాయి. హాయి! హాయి!' అనుకుని ఇంకా లోపలినుండి వచ్చే సుఖపుటావిర్లను అనుభవిస్తూ పడుకున్నాడు.

"ఏమండీ! నిన్న ఉత్తరం చదివారా?" పార్వతి గొంతు.

సుఖభంగం అయినందుకు కోపంతో కళ్ళు తెరిచి చూశాడు.

"ఏం ఉత్తరం?" అన్నాడు మొహం చిట్లించి.

"చదవలేదా? నిన్న మా నాన్న ఉత్తరం రాశాడు. మా ఊరిలో మిల్లుల పద్దులు రాస్తే నెల కింత ఇస్తారట. అక్కడయితే హైస్కూలు పిల్లలకు ప్రైవేట్లుకూడా చెప్పుకోవచ్చు" అంది భయంగా, ఎక్కడ అరుస్తాడో నని.

రాజారావు అర్థం కానట్లు కాస్సేపు నిలువుగుడ్లేసుకుని చూశాడు. తరవాత చిచ్చుబుడ్డి లాగ శబ్దం చేశాడు. పార్వతిని లాగేసుకుని మొహమంతా ఉమ్మి ఉమ్మి చేసేసి, "వంట కాదు, వడిచ్చినా పోదాం. బాబోయ్, పోదాం,పోదాం,పోదాం,డాళింగ్, డాళింగ్, పోదాం" అనేసి స్ప్రింగులాగా పైకి లేచి, "ఇప్పుడు ఒంటి గంటకు బండుంది. సామానంతా సర్దెయ్యి. సువ్వే పని తెమలకుండా చేసి బండి పోగొట్టావంటే ఊరుకునేది లేదు" అని అందరికీ వినిపించేట్టు పెద్దగా అరిచి బజారుకి పరుగెత్తాడు.

పార్వతి తనకి జన్మ జన్మలకీ కోపిష్టి మొగుడే కావాలని కోరుకుంది.

రాజారావుకి కమ్యూనిస్టు మిత్రుడు ఎదురయ్యాడు.

"వాట్, మై డియర్ కామ్రేడ్! ఈ మధ్య చైనా గురించి ఓ పుస్తకం వచ్చింది. చదివావా? ఏమి టలా తెల్ల బోతావు? నీ అభిప్రాయం గ్రహించాను. పిచ్చివాడా! నేను కమ్యూనిస్టు నని అందరికీ చెప్పుకుంటారా? అది చాలా రహస్యం. అన్నట్టు నాకు ఉద్యోగం దొరికింది, బ్రదర్. వస్తా. టైమ్ లేదు" అని అటూ, ఇటూ తిరిగాడు. అమెరికా గురించికూడా పొగుడుదామని అమెరికా వాడి కోసం తెగ తిరిగాడు. కాని, వాడు కనపడలేదు. ఇంటి కొచ్చి చూరుకింద కుక్కిమంచం లో వేపచెట్టు గాలి ననుభవిస్తూ కళ్ళు మూసుకుని పడుకున్నాడు.

'లేద్దామా? నా కేం పనుందబ్బా?' అని ప్రశ్నించుకున్నాడు.

'అయ్య బాబోయ్! నాకు చచ్చేంత పనుంది. నాకు తీరికెక్కడిదీ? ఛీ ఛీ! నాకు సోమరులంటే అసహ్యం. షూట్ డెవ్". మంచం మీదనుండి ఎగిరి దూకి, "పార్వతీ! అంతా సర్దేశావా? ఎప్పుడూ నీది తాబేలునడకే!" అని అందరికీ వినబడేట్టు అరిచాడు. ★

సామాన్యులు

చిత్రం— భూషణం (హైదరాబాదు)

